

బ్రాంచ్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మండపేట

రాజోలు మండలం గూడపల్లి పిఏసిఎస్ సిఇఒను వేతనాలు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ ,హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆవె గురువారంఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ఇప్పటికీ కోఆపరేటివ్ సొసైటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. అలాగే పని చేస్తున్న సిబ్బంది వేతనాలు ఇవ్వకుండా పని భారాన్ని పెంచడం దారుణమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే గూడపల్లి సిఇఒ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆతని వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని, వేధింపులకు గురి చేస్తున్న బ్రాంచ్ మేనేజర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని కృష్ణవేణి డిమాండ్ చేశారు.

టీచర్ ఎంఎల్‌సి పోలింగ్‌కు ఓటెత్తారు

92.62 శాతం నమోదు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఆరు జిల్లాల పరిధిలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. రికార్డు స్థాయిలో 92.62 శాతం నమోదైంది. 116 పోలింగ్ కేంద్రాల్లో ఎక్కడా ఎటువంటి అసంఘటనలకు తావులేకుండా పోలింగ్ ముగియడంతో యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఈ పోలింగ్ కోసం కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. వివిధ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు. కంట్రోల్ రూమ్ నుంచి ప్రతి రెండు గంటలకు ఓటింగ్ శాతం విడుదల చేశారు. బ్యాలెట్ బాక్సులను కాకినాడ జెఎన్‌టియుకెలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.



రాజమహేంద్రవరం తహశీల్దార్ కార్యాలయంలో బారులు తీరిన ఓటర్లు



ఓటు వేసిన మహిళా ఉపాధ్యాయులు

ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమంగా పుంజుకుంది. మధ్యాహ్నం రెండు గంటలకే 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. పోలింగ్ ముగిసే సమయానికి 92 శాతానికిపైగా ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 95.21 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 88.70 శాతం నమోదైంది. మిగిలిన జిల్లాల్లో 91 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. మొత్తం 16,737 మంది ఓటర్లకు 15,502 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి తెలిపారు.



స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తూ...

విజయం తథ్యం : గోపిమూర్తి



ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకులు, ప్రజా సంఘాలు మద్దతుతో పోటీలో నిలిచిన తనకు విజయం తథ్యమని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి ధీమా వ్యక్తం చేశారు. కాకినాడ యుటిఎఫ్ హోమ్‌లో నాయకులు, ప్రజా సంఘాలనేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ శాతం ఎక్కువగా నమోదైందని, తప్పకుండా విజయం సాధిస్తానే నమ్మకం ఏర్పడిందన్నారు. తాను గెలిస్తే పిడిఎఫ్ లక్ష్యాలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై మండలిలో గళం విప్పుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్, ప్రధాన కార్యదర్శి టీ.చక్రవర్తి, రాష్ట్ర కార్యదర్శి అన్నారం, సీనియర్ యుటిఎఫ్ నాయకులు సత్తిరాజు, వర్మ, ప్రజాసంఘాల నాయకులు, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.ప్రసాద్ కాకినాడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జిల్లాల వారీగా పోలింగ్ ఇలా...

జిల్లా పేరు	మొత్తం ఓట్లు	పోలైనవి	శాతం
ఎఎస్‌ఆర్ జిల్లా	637	565	88.70
తూర్పు గోదావరి	2990	2753	92.07
ఏలూరు	2667	2444	91.64
కాకినాడ	3418	3118	91.22
అంబేద్కర్ కోనసీమ	3296	3138	95.21
పశ్చిమ గోదావరి	3729	3484	93.43

విద్యుత్ బిల్లుల షాక్

వినియోగదారులపై ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల బాదుడు

ఏడాదికి రూ.336 కోట్ల వరకూ భారం

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పి.నాగమణికి గత నెలలో రూ.1,200 వరకూ బిల్లు వచ్చింది. ఈ నెల ఏకంగా రూ.2,459 బిల్లు రావడంతో అవాక్కైంది. ఏంటి అని ఆరా తీయగా... సర్దుబాటు ఛార్జీలు అదనంగా రూ.1,100 కట్టాల్సి వస్తుందని తెలుసుకుంది. ఇప్పటికే కరెంటు బిల్లు ఎక్కువగా వస్తుందని ఆందోళన చెందుతున్న ఆమె.. ఈ నెల బిల్లు చూసి గగ్గోలు పెడుతుంది. ఈ సర్దుబాటు ఒక్క నాగమణికి మాత్రమే పరిమతం కాలేదు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులందరికీ సర్దు'పోటు' వర్తిస్తుంది. ఇప్పటికే ధరలతో సతమతమవుతూ అర్ధాకలితో జీవనం సాగిస్తున్న సామన్యులు పెరిగిన విద్యుత్ ధరలతో మరింత ఆందోళనకు గురువుతున్నారు.


Reading Mode : IR
DT:04-12-2024 Time :09:12 am
BNo 51272074495 GRP:M1
ERO RAJAHMUNDRY TOWN
SEC RAJAMAHENDRAVARAM-D2
DIST EAST GODAVARI
UNQ SC 20744495
SCNO 1432022204007877
NAME PILLANAGAMAN..
ADDR ARYAPURAM
CAT :1 PH :1
SCAT : LT Domestic Domestic
CONTRACTED LOAD 0.32KW
CONNECTED LOAD 0.32KW
MNo 4356242 MF:1.0
READING MONTH STS
PRES KWH 14525 04-12-2024 1
PREV KWH 14293 03-11-2024 1
AVG UNITS 201
BILLED UNITS 232
RMD 1.3KVA
ENERGY CHRG 1239.90
FIXED CHRG 10.00
CUST CHRG 55.00
ED 13.92
SURCHARGES 25.00
ED INT 0.19
TRUEUP CHRG 0.00
FPPCA CHRG 106.36
FPPCA2 CHRG 71.00
SHORTFALL 0.00
ACD SURCHRG 0.00
FAN INSTAL 0.00
ADJ AMOUNT 0.00
LOSS/GAIN -0.37
BILL AMOUNT 1521.00
GOVT SUBSIDY 162.00
BILL AFT SUB 1359.00
ISD-TDS : 0.00
ARREARS
BEF 01/04/24 0.00
AFT 01/04/24 1100.71
NET BILL 2459.71
DUE DATE 18-12-2024
DISC DATE 03-01-2025

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గతంలో వినియోగించిన విద్యుత్‌కు ట్రూ అప్ ఛార్జీల పేరుతో చేస్తున్న వసూలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. రాబోయే నాలుగేళ్ల పాటు ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని చెప్పడతంతో సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ ఉత్పాదన వ్యయం, కొనుగోలు ధరల వ్యత్యాసాన్ని గతంలో ట్రూఅప్ పేరుతో ఏడాదికి ఒకసారి లెక్కించి వసూలు చేసేవారు. కొత్త నిబంధన ప్రకారం ఇకపై ఏ నెలకు ఆ నెల విద్యుత్ బిల్లుతో కలిపి వసూలు చేస్తున్నారు. ట్రూ అప్ చార్జీల కిందగతంలో వాడుకున్న కరెంటుకు యూనిట్‌కు రూ.20పైసలు నుంచి 80 పైసలు వరకు వసూలు జరుగుతోంది. తాజాగా డిసెంబరు నుంచి ప్రతి నెలా కరెంటు బిల్లులో కలిపి రాబట్టుకోనున్నారు. దీని వలన ఉమ్మడి జిల్లాలోని వినియోగదారులపై ఏడాదికి రూ.336కోట్లకు పైగా భారం పడనుంది.

జిల్లాలో రోజుకు 20 మిలియన్ యూనిట్ల వినియోగం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 19.16లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 16.23 లక్షల గృహాల కనెక్షన్లు ఉన్నాయి. వీటితోపాటు, వాణిజ్యం, పరిశ్రమలు, తాగునీటి కనెక్షన్లు, వీధిలైట్లు తదితర కనెక్షన్లు 3.07 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం రోజువారీగా 20 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. అందులో 8 మిలియన్ యూనిట్ల వరకూ గహ అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రత నెలా ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.400 కోట్లు డిమాండ్ నోటీసులు (కరెంటు బిల్లులు) జారీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 80 లక్షల యూనిట్ల విద్యుత్‌ను నిత్యం వాడుతున్నారు. ట్రూ అప్ ఛార్జీలు యూనిట్‌కు 20పైసల లెక్కన వసూలు చేస్తే రోజుకు రూ.16 లక్షల చొప్పున నెలకు సుమారు రూ.4.80 కోట్ల వరకూ భారం ఉంటుంది. యూనిట్‌కు 0.60 పైసలు చొప్పున లెక్కిస్తే రోజుకు రూ.60 లక్షల చొప్పున నెలకు రూ.12 కోట్ల మేర గహ వినియోగదారంలు చెల్లించాల్సి వస్తుంది. సరాసరిన రూ.28కోట్ల మేర భారం పడుతోంది. ఒక వినియోగదారుడు నెలకు 300 యూనిట్లు విద్యుత్ వాడితే ట్రూ అప్ చార్జీల కింద యూనిట్‌కు 80 పైసలు చొప్పున రూ.240 అదనంగా చెల్లించాల్సి వస్తోంది..

మారని విధానాలు

తాము అధికారంలోకొస్తే విద్యుత్ బిల్లులు పెంచబోమని వీలైతే తగ్గించేందుకు ప్రయత్నిస్తామని సాక్షాత్తూ టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు అనేక సభల్లో హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ట్రూ అప్ విద్యుత్ ఛార్జీల వడ్డనకు తెరతీశారు. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధన ధరలు, కొనుగోలు చేసే విద్యుత్ ధరల వ్యత్యాసాన్ని లెక్కించి ఆ లోటను భర్తీ చేసేందుకు ట్రూ అప్ చార్జీలు వసూలు చేసే తాజా నిర్ణయంతో ప్రభుత్వం ప్రజలకు మరోసారి షాక్ ఇచ్చింది.




కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్‌సి నాయకులు

మహాగర్జన విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న గుంటూరు నల్లపాడులో నిర్వహిస్తున్న మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు జెఎసి నాయకులు కోరారు. ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో గురువారం మాలల మహాగర్జన కరపత్రాలను వారు విడుదల చేశారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంకి వెంకట బాబ్జి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎపి లో అతిపెద్ద సామాజిక వర్గం మాల సామాజిక వర్గం అని వివిధ రాజకీయ పార్టీలు మాలలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటూ అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాలలు ఐకమత్యంతో ఒక తాటిపైకి వచ్చి ఎస్‌సి వర్గీకరణను అడ్డుకోవాలన్నారు. వర్గీకరణపై ఎపి ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రద్దుచేసి ఎస్‌సి వర్గీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పెయ్యల పరశు రాముడు, జల్లి శ్రీనివాసరావు, నాతి శ్రీనివాసరావు, కుంచే బాబులు, బడుగు శ్రీనివాస్, తాళ్ల రవి, పోలినాటి వెంకటే శ్వరరావు, గెద్దాడ బుద్ధరాజు తది తరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పెళ్లిళ్లకు ధరల సెగ

గతేడాది కంటే రెట్టింపైన ఖర్చులు బెంబేలెత్తుతున్న పేదలు, మధ్యతరగతి ప్రజలు

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలి

ప్రజాశక్తి - అమలాపురం

రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుని గిట్టుబాటు ధరలు పొందాలని జెసి టి.నిషాంతి అన్నారు. గురువారం రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి, పౌరసరఫరాల మేనేజింగ్ డైరెక్టర్లు అమరావతి నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం కొనుగోలు సంబంధించిన అంశాలు సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జెసి మాట్లా డుతూ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లోకి సొమ్ములు జమ చేస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్‌ఎంఎంఎస్'పై డిఇఒ సమీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం



మాట్లాడుతున్న డిఇఒ షేక్ సలీం బాషా

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల్లో గురువారం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అర్హత పరీక్ష(ఎన్‌ఎంఎంఎస్)కు సంబంధించిన చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులతో డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పది పరీక్షల మాదిరిగానే ఎన్‌ఎంఎంఎస్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం ఇన్‌చార్జ్ అసిస్టెంట్ డైరెక్టరు బి.హనుమంతరావు మాట్లాడుతూ అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కేంద్రాల పరిధిలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులతో విద్యాపరమైన అంశాలపై డిఇఒ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష సిఎంఒ బివివి.సుబ్రహ్మణ్యం ఎఎంఒ పి.రాంబాబు పలువురు పాల్గొన్నారు.

7న మెగా పేరెంట్స్ మీట్ : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

విద్యా ప్రమాణాల మెరుగుదలకు మెగా పేరెంట్-టీచర్ మీట్ ఏకకాలంలో ఈ నెల 7న జిల్లా అంతటా 1,582 పాఠశాల్లో నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అమరావతి నుంచి 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ మెగా సమావేశాల సన్నద్ధత విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే రోజున మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు స్థల దాతలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షించే విధంగా ప్రయివేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ మెగా పేరెంట్- టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో ఈ సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాలను మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని వినూత్నంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా వద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తూ గరిష్ఠంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకువెళ్లేందుకు చర్యలు చేపడతారన్నారు. మెగా పేరెంట్ - టీచర్ మీట్ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం1 గంట వరకు నిర్వహించాలన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశాలలో పాల్గొంటారన్నారు. విద్యార్థుల సృజనాత్మకతకు అనుగుణంగా తయారు చేయబడిన ప్రత్యేక ఆహ్వానపత్రాలతో పేరెంట్, టీచర్లను అహ్వానిస్తారన్నారు. అహ్లాదకరమైన వాతావరణంలో చదువుల పండుగ తరహాలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం తల్లి దండ్రులు, విద్యార్థులతో మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొంచించబడిన స్నేహపూర్వకమైన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో తరగతి ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను తల్లిదండ్రులకు వివరిస్తూ వారితో వివరణాత్మకమైన చర్చలు జరుపుతారన్నారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల ప్రగతి వివేచికను చదవడం తోపాటు పాఠశాల మౌలిక వసతులు, విద్యా ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్ వివరాలను తెలియజేస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం బస్సు గ్యారేజీని సందర్శించిన 'ముక్తేశ్వరం' విద్యార్థులు

వృత్తి విద్యతో స్వయం ఉపాధి

ప్రజాశక్తి - అయినవిల్లి

వృత్తివిద్యను అభ్యసించడం వలన స్వావలంబన, స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని అమలాపురం డిపో మేనేజర్ కె. సత్యనారాయణ మూర్తి అన్నారు. అమలాపురంలోని ఎపిఆర్‌టిసి మెకానికల్ బస్సు గ్యారేజ్ ను గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులు చదువుచున్న 95 మంది విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిమ్మకాయల గణేశ్వరరావు పర్యవేక్షణలో సందర్శించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ లోకోమోటివ్ కోర్సులు అభ్యసించడానికి ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు ఆయన సమాధానాలిచ్చారు. ఇంకా ఈ ఇండస్ట్రియల్ టూర్ లో జిల్లా బాలికా శిసు సంక్షేమ అభివృద్ధి అధికారి ఎంవికె.భీమా రావు, ఒకేషనల్ కోఆర్డినేటర్ కె.రమేష్, ఆటోమోటివ్ ట్రయినర్ వై.వెంకటేష్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి.సాయి శ్రీనివాస్, యన్.మేరీగ్రేస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎమ్. రమేష్, కె.వెంకట్రావు తది తరులు పాల్గొన్నారు.

'హౌస్ హోల్డ్' సర్వేలో అల్లవరానికి ప్రథమ స్థానం

ప్రజాశక్తి - అల్లవరం

హౌస్ హోల్డ్ ఇమేజ్ క్యాప్చర్ సర్వేలో అల్లవరం మండలం రాష్ట్రంలోనే ప్రథమం లో నిలిచిందని అల్లవరం ఎంపిడిఒ బి.కష్ణమోహన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హౌస్ హోల్డ్ ఇమేజ్ క్యాప్చర్ సర్వేలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు అల్లవరం మండలం కేవలం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే 22860/22860 సర్వే పూర్తి చేసుకుని 100 శాతం సాధించిన మొదటి మండలంగా అల్లవరం నిలిచిందన్నారు. ఈ సంద్భంగా దిశా నిర్దేశం చేసిన కలెక్టర్‌కు, వివరాలు తెలిపి సహకరించిన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చిత్త శుద్ధితో నిర్వహించిన డిజిటల్ అసిస్టెంట్లు, ఇతర సచివాలయం సిబ్బందిని ఎంపిడిఒ అభినందించారు.

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు



నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కూటమి నేతలు

బడుగు వాని లంక ప్రధాన రహదారికి సిసి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం మయ్యాయి. అక్టోబర్17న కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఈ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. గురువారం ఈ పనులను స్థానిక కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు తదితరులు నిర్మాణ పనులను పరిశీలించారు. అయితే ఈ రహదారిలో కల్వర్టులు ఉన్నాయని వాటి విస్తరణ జరగడం లేదన్నారు. వాటి అభివృద్ధి విషయాన్ని ఎంఎల్‌ఎ సత్యానందరావు దృష్టికి తీసుకొని వెళ్లామన్నారు. తొందరలోనే వాటికి నిధులు మంజూరు చేసి కల్వర్టు నిర్మాణా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. రూ. 30 లక్షలు ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో రహదారికి రెండు వైపులా సిసి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వంశీ తెలిపారు.

విఎఎలు, విహెచ్‌ఎలకు అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

మొగలికుదురు రైతు సేవా కేంద్రంలో పి.గన్నవరం, రాజోలు సబ్ డివిజన్ల విఎఎ, విహెచ్‌ఎలకు జిల్లా వనరుల కేంద్రము డిఆర్‌సి వ్యవసాయాధికారి జె.మనోహర్ ప్రపంచ నేల దినోత్సవం గురించి గురువారం అవగాహన కల్పించారు ఉద్యానవన శాఖాధికారి దిలీప్ ఉద్యానవన పంటల విస్తరణ తదితర అంశాలు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎస్‌జెవి.రామ్మోహనరావు, మామిడ కుదురు వ్యవసాయాధికారి బి.మృదుల, రాజోలు ఎఒ వై.మధు తదితరులు పాల్గొన్నారు.



పెదబాబును సత్కరిస్తున్న టిడిపి నాయకులు

శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెదబాబుకు సత్కారం

ప్రజాశక్తి - అంబాజీపేట

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొంతు గంగాధరరావు(పెదబాబు) విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో గణపతి వీర రాఘవులు, అరిగెల బలరామమూర్తి, రావణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దొమ్మేటి వెంకట రామారావు, గంటి సాయి తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

డంపింగ్ యార్డుగా పంట కాలువ

ప్రజాశక్తి -సఖినేటిపల్లి

మండలంలో టేకిశెట్టిపాలెం గ్రామంలో పి.గన్నవరం ప్రధాన పంట కాలువను డంపింగ్ యార్డ్ గా మార్చేస్తున్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను పారిశుధ్య కార్మికులు పంట కాలువ పక్కన పడవేసి తగలబెడుతున్నారు. దీంతో చుట్టుపక్కల దట్టమైన పొగ వ్యాపించడంతోపాటు వ్యర్థాలు పంట కాలువలోకి చేరి నీరు కలుషితం అవుతోందని స్థానిక రైతులంటున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పంట కాలువలు పక్కన చెత్తకుప్పలు తొలగించాలని రైతుల కోరుతున్నారు.



భోజనం ప్లేట్లు అందుకున్న విద్యార్థులతో ఎంఇఒ

దాతల సహకారం ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ప్రశంసనీయమని ఎంఇఒ భమిడిపాటి అప్పాజి అన్నారు. మండలంలోని చింతలూరు ఎంపిపి పాఠశాల్లో విద్యార్థులకు దాత సహకారంతో ఎంఇఒ భమిడిపాటి అప్పాజీ చేతుల మీదుగా గురువారం భోజనం ప్లేట్లను అందజేశారు. విజయవాడకి చెందిన సాధినేని రాజేశ్వరి తన పెద్ద కుమారుడు నూతన వెంకట సాయి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు భోజన ప్లేట్లను సమకూర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, వాసా దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంఎల్‌ఎ బండారు

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కొత్తపేట

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు స్థానిక శ్మశానం అభివృద్ధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అభివద్ధి లేక అంత్యక్రియలకు సరైన సౌకర్యాలు లేక శ్మశనాంలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని పూర్తి స్థాయిలో శ్మశానాన్ని అభివృద్ధి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో నంబూరి రెడ్డియ్య, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, సాదా శ్రీను, పినిపే ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పిఎస్‌ను సందర్శించిన సిఐ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ గురువారం ఆత్రేయపురం స్టేషన్ ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మండల మహిళా సమైక్య భవనంలో జరుగుతున్న ఎంఎల్‌సి ఉప ఎన్నికలను పక్రియను సిఐ విద్యాసాగర్ పరిశీలించారు.

నేరాలు ఘోరాలు

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - ఆలమూరు

33 మద్యం సీసాల విక్రేత అరెస్టు చేసి, అతని బైక్ సీజ్ చేసి గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ సిహెచ్.విద్యాసాగర్, ఇంచార్జ్ ఎస్.రాము తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని గుమ్మిలేరుకు చెందిన ఇసుకపాటి సోహెల్ ఎలక్షన్ కోడ్ అమలును నిర్లక్ష్యం చేస్తూ తన బుల్లెట్ బైక్‌పై 33 మద్యం సీసాలతో వస్తున్నాడు. స్థానిక సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సిబ్బందిని చూసి పారిపోయే ప్రయత్నం చేసే లోపల పట్టు బడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ విద్యాసాగర్, ఇంచార్జ్ ఎస్ఐ రాము తెలిపారు.రి

ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వ్యక్తి మృతిపై అతని సోదరుడు బాలయోగి చేసిన ఫిర్యాదు మేరకు ఖననం చేసిన మృతదేహానికి పోలీసులు గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మర్లపాలెం కాశి వారి పేటకు చెందిన కాశి సత్యనారాయణ (45) గత ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతని మతదేహాన్ని సోమవారం ఖననం చేశారు. అయితే మృతుడి సోదరుడు బాలయోగి కాశి సత్యనారాయణది ఆత్మహత్య కాదని, దీనిపై దర్యాప్తు చేయాలని చేసిన ఫిర్యాదుపై సిఐ ఎం.మోహన్ కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. అనంతరం వైద్యులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య విజయకుమారి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వ్యాపారంలో నష్టం వచ్చిందని మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసు వివరాలు ప్రకారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామానికి చెందిన ఎడ్ల నాగ ఫణీంద్ర (27) పచ్చళ్ల వ్యాపారం చేస్తూ భార్యా, బిడ్డలను పోషించుకుంటున్నాడు. ఇటీవల కాలంలో పచ్చళ్ళ వ్యాపారంలో నష్టాలు రావడంతో మనస్థాపం చెందిన అతను ఈనెల 3న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో గురువారం సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు పెద్దాపురం ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న 9 మంది అరెస్టు

ప్రజాశక్తి - పెరవలి

మల్లేశ్వరంలో పేకాడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.13,170 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు. పేకాట, కోడి పందేలు, బెట్టింగ్ వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

'వివాదాలు సృష్టించొద్దు'

ప్రజాశక్తి - యానాం

'నేను రాజకీయాలకు అతీతం. నేను ఎవరిపైనా ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. అనవసరంగా తనపై లేనిపోని వివాదాలు సృష్టించవద్దు' అని రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీ అధినేత డాక్టర్ జిఎన్. నాయుడు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తనను కలిసి పలు అంశాలు చర్చించామని వివరించారు. అయితే సోషల్ మీడియా, ఇతర పలు పత్రికల్లో మా మధ్య జరిగిన భేటీలో తాను చేయని వ్యాఖ్యలను చేసినట్లు ప్రచారం చేస్తున్నారని, ఆ వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. యానాంలో వర్కర్స్ కాలనీ సిద్ధంగా ఉందని, పట్టాలు పంపిణీ మాత్రమే చేయాల్సి ఉందని, అందుకు సహకరించాలని మాత్రమే తాను ఎంఎల్ఎతో చర్చించినట్లు వివరణ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యమన్నారు. గతంలో ఎన్నో సామాజిక సేవలను అందించిన ఉదంతాలను ఆయన గుర్తు చేశారు.

'స్మార్ట్ స్కూల్‌గా మార్చండి'

ప్రజాశక్తి - యానాం

స్థానిక రాజీవ్ గాంధీ గవర్నమెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌ను స్మార్ట్ స్కూల్‌గా మార్చు చేయాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును విద్యార్థులు కోరారు. స్కూల్లో టాయిలెట్స్ కొరత ఉండడంతో స్కూల్ హెచ్ఎం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన గురువారం హైస్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మిగతా హైస్కూల్స్ మాదిరిగానే తమ స్కూల్‌ను కూడా స్మార్ట్ స్కూల్‌గా మార్చాలని కోరారు. స్కూల్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. స్మార్ట్ స్కూల్స్‌కి సంబంధించి రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం, ఎంజిజి బాయ్స్ హైస్కూల్స్ ఎస్టిమేషన్ వేయాలని అధికారులకు సూచించారు. అనంతరం టీచర్స్ అసోసియేషన్‌కి సంబంధించి డెలికేట్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని టీచర్ల యొక్క సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఔట్ సోర్సింగ్ స్టాఫ్ రావాల్సిన 14 నెలల బకాయిలను రప్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు.

డైమండ్ గ్రూప్ స్నేహ హస్తం

ప్రజాశక్తి - తాళ్లరేవు

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాల్య స్నేహితుని డైమండ్ గ్రూప్ పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయాన్ని అందించారు. 1987-88 10వ తరగతి వరకూ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న డైమండ్ గ్రూపు సభ్యుడు పులపకూర సుధాకర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. ఇది తెలుసుకున్న గ్రూపు సభ్యులు కాకినాడ రూరల్ ఇంద్రపాలెంలో ఉంటున్న సుధాకర్ నివాసానికి వెళ్లి రూ.50 వేలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైమండ్ గ్రూప్ సభ్యులు బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, గంజా సూరిబాబు, పొన్నాడ పేరయ్యరాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంఎల్‌సి ఉపఎన్నిక


ఉప్పలగుప్తంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయ దంపతులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యా య ఎంఎల్‌సి నియోజకవర్గం ఉప ఎన్నిక గురువారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సరళిని అధికారులు పరిశీలించారు.

అమలాపురం: స్థానిక బాలుర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయ ఎంఎల్‌సి పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. 3296 ఓట్లుగాను 3198 మంది ఉపాధ్యాయులు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లాలో 95.21 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి ఓటింగ్ సరళిని పరిశీలించామని ఉభయగోదావరి జిల్లాల్లో ఎన్నికలు ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా జరిగిందనియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు.. గురువారం పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లా, కోనసీమ జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి.సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులు పి.సురేంద్ర కుమార్, ట్రెజరర్ సిహెచ్.కేశవరావు, జిల్లా కార్యదర్శిలు జివి.రమణ, టి.దుర్గాప్రసాద్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, ప్రజా సంఘాల నాయకులు కారెం వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, బలరాం, కృష్ణవేణి, నాగ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట:** కొత్తపేట డివిజన్ లోని ఏడు మండలాల్లోని టీచర్ ఎంఎల్‌సి ఎన్నికల్లోను 96.28 శాతం ఓటింగ్ జరిగినట్లు కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్ తెలిపారు. **మామిడికుదురు**: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎంఎల్‌సి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలింగ్ శిబిరాన్నిగురువారం పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు మనోహర్, రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు, డివి.రాఘవులు, ఆండ్ర మాల్యాద్రి సందర్శించారు. ఈ పోలింగ్ శిబిరం లో జిల్లా యూత్ నాయకులు సిహెచ్ కేశవరావు ,కుడుపూడి సత్యనారాయణ మండల యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి పరిశీలించారు. **రామచంద్రపురం**: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్ వివరాలను రామచంద్రపురం డివిజన్ అధికారి దేవర కొండ అఖిల వివరించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్‌లను, పోలింగ్ శాతాన్ని ఆమె విలేకరులకు తెలియజేశారు. రామచంద్రపురం - 94శాతం, కె.గంగవరం-90, మండపేట-93 శాతం, రాయవరం- 93 శాతం, కపిలేశ్వరపురం - 96 శాతం ఎన్నికల పోలింగ్ శాతం నమోదైందని ఆమె తెలియజేశారు. పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల పర్యవేక్షించారు. శాంతి భద్రతలను రామచంద్రపురం డిఎస్‌పి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. రామచంద్రపురం మండలంలో మొత్తం 414 ఓట్లు నమోదు కాగా వాటిలో 393 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 243, ఓట్లు మహిళలు 151 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 94.93 శాతం ఓట్లు పోలయ్యాయని రామచంద్రపురం తహశీల్దార్ ఎం సావిత్రి తెలిపారు. అదేవిధంగా కె.గంగవరం మండలంలోని 76 ఓట్లు నమోదు కాగా 69 ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ పురుషుల 52 ఓట్లు నమోదు కాగా మహిళలు 17 మంది ఓటు వేశారు. మొత్తం 91 శాతం ఓట్లు నమోదైనట్లు కె.గంగవరం తహశీల్దార్ బండి మృత్యుంజయరావు తెలియజేశారు. **కె.గంగవరం :** మండలంలో మొత్తం 76 ఓట్లు ఉపాధ్యాయులు నమోదు కాగా వీటిలో 55 మంది మాత్రమే మధ్యాహ్నం రెండు గంటలు వరకు పోలింగ్ నమోదయింది. ఎన్నికల కేంద్రాన్ని ఆర్‌డిఒ డి.అఖిల, కె. గంగవరం తహశీల్దార్ బండి మృత్యుంజయులు పరిశీలించారు.**ఆలమూరు** : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోని ఓటింగ్ సరళిని కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ పరిశీలించారు. **ఐ.పోలవరం:** తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 66మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. **ఆత్రేయపురం:** స్థానిక మండల మహిళా సమైక్య భవనంలో గురువారం జరిగిన ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. 44 ఓట్లు గాను 30 మంది పురుషులు 13 మంది మహిళలు మొత్తం 43 మంది ఉపాధ్యాయులు తమ ఓట్లను వేశారు 97. 72 శాతం ఓటింగ్ నమోదయింది. **ముమ్మిడివరం:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఓటింగ్ జరిగింది. మండలంలో 137 ఓట్లకు గాను 130 ఓట్లు పోలవ్వగా, 94.89 శాతం మంది ఓటును వినియోగించుకున్నట్లు ఎఇ ఆర్ఒమరియు తహశీల్దార్ ఎం సుబ్బలక్ష్మి తెలిపారు. **రావులపాలెం:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 53 పోలింగ్ కేంద్రాన్ని ఆర్‌డిఒ పి.శ్రీకర్ పరిశీలించారు. పోలింగ్ సరళిని పిఒ ఆనంద్ కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. **ఉప్పలగుప్తం:** ఎంఎల్‌సి ఎన్నిక ఓటింగ్ ప్రక్రియ కోసం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం.66లో 55 ఓట్లకు గాను 54 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎం.ఆనందబాబు తెలిపారు. పోలింగ్ ప్రక్రియను అమలాపురం ఆర్‌డిఒ కె.మాధవి, తహశీల్దార్ విఎస్ దివాకర్ పరిశీలించారు. **కపిలేశ్వరపురం:** స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో ఎంఎల్‌సి ఓటింగ్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 56 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 56 మంది తమ ఓటు హక్కు వినియో గించుకున్నట్లు తహశీల్దార్ పి.చిన్నారావు తెలిపారు.



కె.గంగవరంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన రామచంద్రపుర ఆర్‌డిఒ


కాట్రేనికోన ఎంపిడిఒ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అమలాపురం ఆర్‌డిఒ


మామిడికుదురులో పోలింగ్ శిబిరాన్ని సందర్శించిన ఎంఎల్‌సి ఐవి


రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్


అగ్ని బాధిత కుటుంబాలకు సాయం అందిస్తున్న ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు

అగ్ని ప్రమాద బాధితులకు ఎంఆర్‌పిఎస్ సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఇటీవల అయినవిల్లి మండలం చింతన లంక లో జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు మండల ఎమ్ఆర్‌పిఎస్ సాయం అందించింది. ఈ మేరకు గురువారం చింతనలంకలో బాధిత కుటుంబాలకు 150 కేజీల బియ్యం నాలుగు బీరువాలను ఎమ్ఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు, మాజీ అధ్యక్షుడు పలివెల రాంబాబు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు సవరపు కుటుంబరావు, ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు సవరపు చంటిబాబు, ఉందుర్తి సంజీవ్, కొల్లి కష్టారావు, సవరపు సుబ్రహ్మణ్యం, నవుండ్రు శ్రీను, వంగలపూడి గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాట్రేనికోన

చెట్లు తొలగింపు నిమిత్తం నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోనీ, చెయ్యరు సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు, కాట్రేనికోన సబ్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. **ముమ్మిడివరం:** మరమ్మతులు, టీ కట్టింగ్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అన్ని ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపు చేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ అమలాపురం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవి కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రజకులపై దాడులు అరికట్టాలని డిమాండ్

ప్రజాశక్తి - ఆత్రేయపురం


రాజవరంలో తొలగించిన రజకుల షెడ్డు

గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై దాడులు పెరిగాయని ఇటువంటి దాడులను వెంటనే అరికట్టాలని రజక చైతన్య సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ రామారావు డిమాండ్ చేశారు. గురువారం రావులపాలెం విచ్చేసిన ఆయనను కొత్తపేట నియోజకవర్గ రజక సేవా సంస్థ సభ్యులు కలిశారు. రాజవరం గ్రామంలో రజకులు ఏర్పాటు చేసుకున్న షెడ్డు ను గ్రామ సర్పంచ్ తొలగించిన విషయాన్ని రామారావుకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్రేయపురం మండలం రాజవరంలో గ్రామంలో కనకదుర్గ వాషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 20 ఏళ్ల క్రితం ఒక షెడ్డును నిర్మించుకున్నారని అన్నారు. అయితే ఆషెడ్డును గ్రామ సర్పంచ్ ఏవిధమైన సమాచారం ఇవ్వకుండా అన్యాయంగా జెసిబి యంత్రాలతో తొలగించి ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు స్వగృహంలో ఆయనను కలిసి రాజవరంలో రజకులకు జరిగిన ఘటనపై న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు గ్రామ సర్పంచ్‌తో ఫోన్లో మాట్లాడి రజకులకు చెందిన షెడ్డును తొలగించిన సంఘటనపై ఆరా తీశారు. రజకులకు చెందిన షెడ్డును యథావిధిగా నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ కి సూచించారు. షెడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటానని రజక సంఘం పెద్దలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెరవలి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎరుకొండ గణేష్, తదితరులు పాల్గొన్నారు

బంచ్ ఫీడింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

బంచ్ ఫీడింగ్, బంచ్ స్ప్రేయింగ్‌తో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అని డాక్టర్ చలపతిరావు (సీనియర్ శాస్త్రవేత్త,హెచ్ఆర్ఐ అంబాజీపేట), డాక్టర్ ఎం.విశ్వనాథ్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ) అన్నారు. గురువారం కేదార్లంక పరిధిలో ఉద్యాన పరిశోధన స్థానం అంబాజీపేట ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం వెంకట రామన్నగూడెంలో నాలుగో సంవత్సరం చదువుతున్న 16 మంది విద్యార్థులు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తల సలహాలతో అరటిలో బంచ్ ఫీడింగ్ బంచ్ స్ప్రేయింగ్ తయారీ విధానాన్ని రైతులకు వివరించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

ప్రజాశక్తి - అయినవిల్లి

ఒక కారు అదుపుతప్పి గురువారం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ముక్తేశ్వరం హైస్కూల్ వద్ద 33కెవి విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొట్టడంతో విద్యుత్ స్తంభం రెండు ముక్కలుగా విరిగింది. కారులో బెలూన్స్ ఓపెన్ కావడంతో కారులో ఉన్న డ్రైవర్ కు ప్రమాదం తప్పింది. కాకినాడ నుండి అయినవిల్లి లంక వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది ఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు

ఎంపిపిల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్యవేణి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రాష్ట్ర ఎంపిపిల కమిటీ (వైసిపి) ప్రధాన కార్యదర్శి గా కపిలేశ్వరపురం ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి నియమితులయ్యారు. ఈ నెల 3న విజయవాడలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిపిల సమావేశంలో తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు సత్యవేణి తెలిపారు. పార్టీ అభ్యున్నతికి తన వంతు కషి చేస్తానన్నారు. ఎంపిటిసి సభ్యుడు పలివెల మధు, నాయకులు మేడిశెట్టి దుర్గారావు ,ఎంపీపీ సత్యవేణికి అభినందనలు తెలిపారు.

విరివిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులు తమ పంట భూముల్లో విరివిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఎడిఎ s.నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా ఆయన గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సంరక్షణ ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సుబ్రహ్మణ్యం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లికి చెందిన వంట్రపాటి బాలగోపాలకష్ణ యాదవ్ కుటుంబ సభ్యులు అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని గురువారం దర్శించికుని పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.16,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

200 పశువులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి - అంబాజీపేట

పశుసంవర్ధక శాఖ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో గంగలకుర్రు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా పశువైద్య అధికారి వెంకట్రావు శిబిరాన్ని ప్రారంబించారు. అనంతరం వైద్య శిబిరం ద్వారా 200 పశువులకు రోగ నిరోధక టీకాలు, పశువులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. జిల్లా పశు వైద్యాధికారి డా.వెంకట్రావు , సహాయ సంచాలకులు డాక్టర్ విజయ రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ చీకట్ల నారాయణమూర్తి, సహాయ సంచాలకులు కొత్తపేట వైద్యులు శ్రీనివాస్, పుల్లేటికుర్రు డాక్టర్ దీపిక, ముక్కామల పశు వైద్యులు, మండల పశు వైద్యాధికారి రాజేంద్రప్రసాద్, మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది పశువైద్య సహాయకులు పాల్గొని పశు వైద్యం అందించారు.

ప్రవీణ్‌కు ఉద్యోగ సంఘాల అభినందన

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కు పలు ఉద్యోగ సంఘాల నాయకులు గురువారం అభినందనలు తెలియజేశారు. పారామెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధవరపు వెంకటేశ్వర్లు, విఆర్ఒల సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, గొల్లపల్లి కృష్ణ, బక్కి రవీంద్ర, కృష్ణారావు, నాగేశ్వరారావు, సూరిబాబు తదితరులు ప్రవీణ్ ను అభినందించిన వారిలో ఉన్నారు.

రెవెన్యూ సదస్సులు వాయిదా

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఈ నెల 6వ తేదీ శుక్రవారం నుంచి నిర్వహించవలసిన రెవెన్యూ సదస్సులను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టరేట్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను లిఫ్ట్ చేసినతర్వాత నుంచి సదస్సులు నిర్వహిస్తారన్నారు.